ఉజ్వల భవితకు వారధి జేకేసీ

- క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సక్సెస్ అవుతున్న విద్యార్థినులు
- వేలాది మందికి దిక్సూచిగా జవహర్ నాలెడ్జ్ సెంటర్



నిపుణులతో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

డాబాగార్డెన్స్: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ) ద్వారా వేలాది మంది విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో దూసుకుపోతున్నారు. నగరంలోని సౌత్‌జైల్‌రోడ్డులోని విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో 2007–2008 విద్యా సంవత్సరం నుంచి జేకేసీ ద్వారా వేలాది మంది విద్యార్థినులు శిక్షణ పొందారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థినులకు కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్, అర్థమెటిక్ వంటి ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యతతో శిక్షణ అందిస్తున్నారు. ముఖ్యంగా జేకేసీ సెంటర్లో సంప్రదాయక కోర్సులైన బీఏ, బీ.కాం., బీఎస్సీ విద్యార్థినులకు కూడా ఉద్యోగావకాశాలు పొందేందుకు తగిన శిక్షణ అందిస్తున్నారు. మూడేళ్లలో 350 మంది విద్యార్థినులు కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు పొందడం విశేషం.

ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలి

2007–2008 విద్యా సంవత్సరంలో విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో జేకేసీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి విద్యార్థిని వృత్తి నైపుణ్యాలు పెంపొందించేందుకు, తద్వారా ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలన్న ఉద్దేశంతో ఈ కేంద్రం ద్వారా ఉత్తమ శిక్షణ అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆర్థిక స్వావలంబన కల్గి ఉండాలని ఆకాంక్షించారు.

మూడేళ్లలో..

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించి కళాశాల జేకేసీ సెంటర్ ద్వారా శిక్షణ పొంది సుమారు 350 మంది విద్యార్థినులు వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు పొందారు. 2021–22 ఏడాదిలో 108 మంది, 2022–23లో 122, 2023–24 విద్యా సంవత్సరంలో 138 మంది జేకేసీలో శిక్షణ పొంది, కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 138 మంది విద్యార్థినులు పలు ఉద్యోగాలు పొందారు.



కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ పొంతున్న విద్యార్థినులు



ఇంటర్నెట్, కమ్యూనికేషన్ శిక్షణలో విద్యార్థినులు

చాలా విషయాలు నేర్చుకున్నా..



జేకేసీ శిక్షణ ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నా. మా సీనియర్స్ కూడా మంచి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారు. ఇంటర్వ్యూకి ఎలా సిద్ధమవ్వాలి? మాట్లాడే తీరు, ప్రవర్తన ఎలా ఉండాలి వంటి అనేక విషయాలు తెలుసుకోగలిగాను. డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి సాధన చేస్తే ఫైనలియ్యర్ వచ్చేసరికి క్యాంపస్ ఇంటర్వ్యూలకు సిద్ధమవ్వవచ్చు. కళాశాల ప్రిన్సిపాల్, జేకేసీ కో–ఆర్డినేటర్, మెంటర్ మమ్మల్ని ప్రోత్సహించి కొత్త కొత్త విషయాలు తెలుపుతున్నారు. **–పి.ప్రశాంతి,** పూర్వ విద్యార్థిని

విద్యతో పాటే అన్నీ..



విద్యార్థినులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందడుగు వేయడం వల్ల ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చూపించే అవకాశం ఉంది. ప్రస్తుత సమాజంలో ఉద్యోగం రావడం చాలా కష్టం. ఆ కష్టాన్ని ఇష్టంగా భావిస్తే సక్సెస్ అవుతాం. అర్థమెటిక్, రీజనింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, పేపర్ రీడింగ్, ప్రజంటేషన్ స్కిల్స్‌తో ఉద్యోగాలకు ఎంపిక అవ్వొచ్చు. పట్టుదల, స్వయంకృషి ఉంటే ఉద్యోగం సాధించగలం. **–షేక్ ఆయిషా,** పూర్వ విద్యార్థినీ

మంచి ఆఫర్లు వస్తున్నాయి



జేకేసీ శిక్షణ ద్వారా అనేక కొత్త విషయాలు తెలుసుకుంటున్నా. ఇంటర్నెట్ వినియోగం, ఇంగ్లిషు మాట్లాడడం, ఇంటర్వ్యూలో ఎలాంటి సమాధానాలు ఇవ్వాలి వంటి విషయాలు తెలుసుకున్నా. క్యాంపస్ ఇంటర్వ్యూలో మంచి కంపెనీలు జాబ్ ఆఫర్స్ ఇస్తున్నాయి. **–టి.ప్రశాంతి,** ఫైనలియర్ విద్యార్థిని

కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ ముఖ్యం



ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ ముఖ్యం. ఇక్కడ వాటితో పాటు జాబ్ స్కిల్స్, టాకింగ్ స్కిల్స్ కూడా నేర్పుతున్నారు. ఇక్కడి విద్యార్థినులు ప్రాంగణ ఎంపికల్లో సత్తా చాటుతున్నారు. **–జి.లలిత,** ఫైనలియర్ బీ.కాం.

జెడ్పీటీసీకి పరామర్శ



కొయ్యూరు జెడ్పీటీసీ నూకరాజును పరామర్శిస్తున్న పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

మహారాణిపేట: విశాఖపట్నం ఆయుష్మాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొయ్యూరు జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజును పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మంగళవారం పరామర్శించారు. స్థానిక వైద్యులతో మాట్లాడి వ్యాధి తీవ్రత, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య అందించాలని వైద్యులను కోరారు. అనంతరం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న జీకేవీధి మండలం చట్రపల్లి వరద బాధితులను విశ్వేశ్వరరాజు పరామర్శించారు.

'చేనేత కార్మికులూ.. పేర్లు నమోదు చేసుకోండి'

మహారాణిపేట: సొంత మగ్గం ఉండి చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న చేనేత కార్మికులు ఈనెల 20వ తేదీలోగా ప్రాథమిక చేనేత సహకార సంఘంలో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి ఆర్‌వీ మురళీకృష్ణ తెలిపారు. 30 మంది సభ్యులు ఉంటే తక్షణం నూతన ప్రాథమిక చేనేత సహకార సంఘం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఎక్కువ మంది సభ్యులు ఉంటే తమను నేరుగా సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని చేనేత కార్మికులు వినియోగించుకోవాలని, చేనేత సహకారసంఘాల ద్వారా ప్రభుత్వం ఇచ్చే థ్రిఫ్ట్ సేవలు, బీమా సౌకర్యాలు, నూలు రాయితీ, ఆప్కాబ్ ద్వారా వస్త్రాల కొనుగోలు, వృత్తిలో శిక్షణ, ముద్రా రుణాలు పొందడానికి అర్హత పొందవచ్చన్నారు.

క్లుప్తంగా

సిరులతల్లికి అష్టదళ పద్మారాధన



అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

డాబాగార్డెన్స్: నగరంలోని బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పి.శ్రీనివాసులరెడ్డి, ఏఈవో వెంపలి రాంబాబు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

అన్నదానానికి కార్పొరేటర్ పూర్ణిమ ఆర్థిక సాయం



అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న కోడిగుడ్ల శ్రీధర్

డాబాగార్డెన్స్: ఫ్రెండ్లీ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన అన్న ప్రసాదానికి కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్సార్ సీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీధర్ దంపతులు రూ.80వేల ఆర్థిక సాయం అందజేశారు. ముందుగా వినాయకుడిని దర్శించుకుని పూజలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. వినాయకుని ఆశీస్సులు వార్డు ప్రజలపై ఉండాలని, జగన్‌మోహన్‌రెడ్డిపై స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. వార్డులో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందివ్వడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

అంగన్‌వాడీ చిన్నారులకు డీ వార్మింగ్ మాత్రల పంపిణీ



చేతుల శుభ్రతపై స్కిట్ ప్రదర్శిస్తున్న చిన్నారులు, ఆశ వర్కర్లు

అల్లిపురం: నులిపురుగులు నివారణ నిమిత్తం అంగన్‌వాడీ చిన్నారులకు డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేశారు. అల్లిపురంలో స్ప్రింగ్‌రోడ్డు అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు ఆశ వర్కర్లు బుద్దా లీలావతి తదితరులు నులిపురుగుల మాత్రలు దగ్గరుండి వేయించారు. అనంతరం చేతులు శుభ్రతపై పాట రూపంలో చిన్నారులతో స్కిట్ ప్రదర్శించారు. వేంకటేశ్వరమెట్ట –1 సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు.

పారిశుధ్య సిబ్బందికి సత్కారం



పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న కార్పొరేటర్ కందుల నాగరాజు

అల్లిపురం: విజయవాడ వరద బాధిత ప్రాంతాల్లో తమ సేవలందించి తిరిగి వచ్చిన జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందిని 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు సత్కరించారు. నేరెళ్లకోనేరులో గల వార్డు కార్యాలయంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కాశీరావు, శానిటరీ మేస్త్రీ కనకరాజు, భారతి, ఝాన్సీ, శంకర్లతో పాటు పారిశుధ్య సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన, ఆదిబాబు, యాదగిరి, శ్రీను, బుజ్జి, రమణ, కందుల బద్రీనాథ్, కేదార్నాథ్ తదతరులు పాల్గొన్నారు.

పీఎంఏవై అర్బన్ 2.0 పథకం ప్రారంభం



కార్యక్రమాన్ని వీక్షిస్తున్న డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పలువురు కార్పొరేటర్లు, అధికారులు

డాబాగార్డెన్స్: పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు కోటి ఇళ్లను అందివ్వడమే లక్ష్యంగా పీఎంఏవై అర్బన్ 2.0 పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి మంగళవారం డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పలువురు కార్పొరేటర్లు, అధికారులు వర్చువల్‌గా ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్(యూసీడీ) ఎంవీడీ ఫణిరామ్ మాట్లాడుతూ పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇళ్ల మంజూరుకు పీఎంఏవై అర్బన్ 2.0 పథకం మార్గదర్శకాలు విడుదలయ్యాయని తెలిపారు. ఐదేళ్లలో ఈడబ్ల్యూఎస్/ఎల్ఐసీ/ఎంఐజీ విభాగాలకు సంబంధించిన ఇళ్లకు రూ.3 లక్షలు, రూ.6 లక్షలు, రూ.9లక్షలుగా కేటాయించారని, రుణాలు సులభతరం చేయడానికి వడ్డీ రాయితీ అందిస్తారన్నారు. ఏపీ టిడ్కో పర్యవేక్షక ఇంజినీర్ డి.నరసింహమూర్తి, కార్యనిర్వాహక ఇంజినీర్ సుధాకర్, జీవీఎంసీ యూసీడీ పీవో డి.లక్ష్మి, జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, ఏపీడీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖ రిటైర్డ్ ఉద్యోగుల విరాళం



జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్‌కు చెక్కును అందజేస్తున్న రిజిస్ట్రేషన్ రిటైర్డ్ ఉద్యోగులు

విశాఖ సిటీ: సీఎం సహాయ నిధికి రిజిస్ట్రేషన్ శాఖ రిటైర్డ్ ఉద్యోగులు రూ.70 వేలు విరాళం అందించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, కార్యదర్శి దామోదరరావు, కోశాధికారి త్రినాథరావు, సభ్యులు మురళి, శివరావు, జగదీష్, బాబ్జి, పోతురాజు, గురురాజు కలెక్టర్ హరేందిరప్రసాద్‌ను కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందినప్పటికీ.. సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న వారిని అభినందించారు.

ఏవీఎన్ కళాశాలలో హిందీ దివాస్

డాబాగార్డెన్స్: స్థానిక ఏవీఎన్ కళాశాలలో మంగళవారం హిందీ దివాస్ నిర్వహించారు. కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రినాయుడు పాల్గొని మాట్లాడారు. హిందీ నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోనాలు వివరించారు. దేశ సమైక్యతకు హిందీ భాష ముఖ్యమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, డీన్ శంకరనారాయణ హిందీ భాష ఆవశ్యకత వివరించారు. కళాశాల హిందీ విభాగధిపతి జీవీఎస్‌పీఎల్ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ హిందీలో 99 మార్కులు సాధించిన విద్యార్థులు కుమార్, తస్వీర్, ఇర్ఫాన్, రహమున్నీసాలకు, వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన కుమార్, ఎంజే స్మృతి, తస్వీర్‌లకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హిందీ అధ్యాపకురాలు భానుమతి, లైబ్రరీ విభాగాధిపతి స్వరాజ్యలక్ష్మి, ఇంగ్లిషు విభాగాధిపతి పైడి రజనీ పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

అదనపు వర్కర్లకు జీతాలు చెల్లించండి

డాబాగార్డెన్స్: జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ విభాగంలో పనిచేస్తున్న 300 మంది అదనపు వర్కర్లకు జీతాలు చెల్లించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారిని మంగళవారం జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరావు అదనపు వర్కర్లతో కలిసి విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ పలు జోన్లలో గత 10 నెలలుగా, మరికొన్ని జోన్లలో 5 నెలలుగా జీతాలు వారికి జీతాలు చెల్లించడం లేదని, అలాగే పీఎఫ్, ఇఎస్‌ఐ చెల్లించలేదని, ఈ విషయాన్ని స్థాయీ సంఘం సభ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చూడాలని కోరారు. వచ్చే శుక్రవారం ఈ అంశాన్ని ఆమోదం తెలిపి వర్కర్స్‌కు జీతాలు చెల్లిస్తామని స్థాయీ సంఘం సభ్యులు తెలిపారని, అలాగే ప్రతి నెలా పీహెచ్ ఔట్ సోర్సింగ్ కార్మికుల వలే జీతాలు చెల్లించాలని, పీఎఫ్, ఇఎస్‌ఐ పూర్తిస్థాయిలో చెల్లించాలని మేయర్, స్థాయీ సంఘం సభ్యులను ఆనందరావు కోరారు.



జీతాల సమస్యను మేయర్ హరివెంకట కుమారికి తెలియజేస్తున్న ఆనందరావు

నేటి నుంచి చండీ సహిత సుదర్శన యాగం

ఆరిలోవ: లోక కల్యాణం కోసం బుధవారం నుంచి ఐదు రోజులు పాటు చండీ సహిత సుదర్శన యాగం నిర్వహించనున్నట్లు బాలభాను అర్చక, పురోహిత సంఘం అధ్యక్షుడు జోస్యుల కామేశ్వర శర్మ తెలిపారు. తోటగరువు ఎర్నిదుర్గమాంబ ఆలయంలో సంఘం ప్రతినిధులు మంగళవారం నిర్వహించిన సమావేశంలో యాగానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

సకల కళలకు అధినేత విశ్వకర్మ

డాబాగార్డెన్స్: విశ్వాసాన్ని మలిచిన సృష్టికర్తగా విశ్వకర్మను ఆరాధించే వృత్తి కార్మికులందరికీ విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని మంగళవారం 38వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక పూజలో వాసుపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల కళలకు, సృజనాత్మకతకు అధినేత విశ్వకర్మ జయంతి ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మానవ మనుగడకు అవసరమైన రకరకాల వృత్తులకు ఆద్యుడు, నాగరికతకు మూల పురుషుడైన విశ్వకర్మను పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కార్యక్రమంలో గురజాపు రవి, కొప్పిలి మణిభూషణరావు, పొందూరి శేఖర్, రామోజీ పెద్దబాబు, పాటోజు ప్రసాద్, ముదకాపు రవి, కోసూరి కిరణ్, ముజీబ్‌ఖాన్, రామరాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



అంబేద్కర్ విగ్రహం నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో చెట్టు కొమ్మలు వేలాడుతున్నాయి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. ఇటీవల కురిసిన వర్షాలు, ఈదురు గాలులుకు చెట్టు కొమ్మలు విరిగి..వేలాడుతున్నాయి. అధికారులు స్పందించి వీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


- ఫొటో : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

ప్రమాదకరంగా ఫ్లెక్సీలు

- ఎప్పుడు కూలుతాయోనని వాహన ఛోదకుల ఆందోళన
- ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపణ



సింహాచలం వైపు వెళ్లే బస్టాప్‌నకు ఆనుకుని అడ్డంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు



జ్ఞానాపురం రైల్వేస్టేషన్ కూడలిలో పోలీస్ రింగ్ పోస్టుకు అడ్డంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

కంచరపాలెం: జ్ఞానాపురం రైల్వేస్టేషన్ బీఆర్‌టీఎస్ రహదారిలో పోలీస్ రింగ్ పోస్టులకు కూటమి నాయకుల ఫ్లెక్సీలు అడ్డంగా ఏర్పాటు చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేడని పలువురు ఆరోపిస్తున్నారు. కాన్వెంట్ కూడలి నుంచి సింహాచలం, కంచరపాలెం నేతాజీ ఫ్లైవోవర్ నుంచి నగరంలోకి వెళ్లే ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు వెళ్లేటప్పుడు ఫ్లెక్సీలు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయి. జ్ఞానాపురం రైల్వే స్టేషన్ కూడలిలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన పోలీస్ రింగ్ పోస్టులకు కూటమి నాయకులు ఫ్లెక్సీలు కడుతున్నారు. ఎండ, వర్షాలకు ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించేటప్పుడు ఫ్లెక్సీలతో ఇబ్బందులు పడుతున్నారు. జోన్–5 టౌన్‌ప్లానింగ్ అధికారులకు సమాచారం అందించినా సిబ్బంది స్పందించడం లేదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. నాయకుల జన్మదినాలు, స్వాగతాల సమయంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు రోజుల తరబడి అలాగే ఉంచేస్తున్నారు. భారీ గాలి–వర్షాల సమయంలో అటుగా ప్రయాణం చేసే వాహన చోదకులపై అవి పడుతున్నాయి. దీంతో వారు ప్రమాదాలకు గురవుతున్నారు. సమస్యపై టౌన్‌ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తే ప్రధాన రహదారిలోనూ, పోలీస్ రింగ్ పోస్టలపై ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు తొలగిస్తే ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిడి ఉంటుందని తెలిపారు.



కూటమి నాయకుల ఫ్లెక్సీలు

ఫ్లెక్సీలు తొలగించండి

కూటమి నాయకులు, కార్యకర్తల ఫొటోలతో ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రమాదకరంగా ఉన్నాయి. గాలి, వర్షాల సమయంలో అటుగా ప్రయాణం చేయాలంటే చాలా భయపడుతున్నాం. పోలీసులు విధులు నిర్వహించడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు.
-కె. మధుసూధన్, స్థానికుడు, జ్ఞానాపురం

అధికారులు స్పందించాలి

ప్రమాదభరితంగా ఉన్న ఫ్లెక్సీలు తొలగించడంలో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి ఆ ఫ్లెక్సీలు తొలగించేలా టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించాలి. అవి ఏ సమయంలో వాహన చోదకులపై పడతాయో అని భయంగా ఉంది.
– ఎ.రవికుమార్, వాహన చోదకుడు, కంచరపాలెం

ప్రపంచ ఓజోన్ పరిరక్షణ ర్యాలీ

డాబాగార్డెన్స్: విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్టూడెంట్స్ సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అర్ మంజులా ర్యాలీ, సెమినార్ ప్రారంభించారు. కళాశాల ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ బి సంతోషి, అనూష, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ శరణ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అరుణపద్మ, డాక్టర్ బి.కల్యాణరాము, పీజీ కెమిస్ట్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ హైమావతి తదితరులు పాల్గొని ఓజోన్ పరిరక్షణ దినోత్సవంపై మాట్లాడారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ మంజుల తదితరులు

బొలిశెట్టి వ్యాఖ్యలు హేయం

సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్

డాబాగార్డెన్స్ : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న కార్మిక సంఘాల నేతలను జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ హేళన చేస్తూ, చౌకబారుగా మాట్లాడడం హేయమని సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ పేర్కొన్నారు. ఈ మాటలు మీరు అన్నారా? లేక మీ అధినేత పవన్ కల్యాణ్ మీతో అనిపించారా? అనే సందేశించాల్సి ఉంటుందన్నారు. వెంటనే ఆయన భేషరతుగా కార్మిక సంఘాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై మీ విధానం ఏంటి? ఈ మూడేళ్లలో మీరు చేసిందేంటి? ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్టీల్‌ప్లాంట్ రక్షణకు పనిచేస్తామని చెప్పారు. ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మీకు చిత్తశుద్ధి ఉంటే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.

కల్తీ నూనె విక్రయాలపై దాడులు

టీచర్‌రోడ్డు: కల్తీ ఆయిల్ అమ్మకాలు జరుపుతున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఫుడ్‌సేఫ్టీ అధికారి జి.వి అప్పారావు దాడులు నిర్వహించారు. పూర్ణమార్కెట్‌లోని శ్రీ విజయలక్ష్మీ ట్రేడ్స్, బాలాజీ ట్రేడ్స్ షాపులపై దాడులు నిర్వహించారు. పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ శాంపిల్స్ సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు.



తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి అప్పారావు

స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ

మహారాణిపేట: ఫిషింగ్ హార్బర్ ఏరియాలో ఉన్న సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ నాటికల్ అండ్ ఇంజినీరింగ్ ట్రెనింగ్ యూనిట్‌లో స్వచ్ఛత హీ సేవ కోసం మంగళవారం సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 30 వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ, పరిసరాల శుభ్రత, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు.